

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 1-2-2025 పేజీలు : 12


## కొటాలగూడలో సిసి రోడ్లు శంకుస్థాపన



- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారం
- వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్లాపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ
- వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాంతర్గత రోడ్ల వ్యవస్థను ప్రతిష్టం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోగల కొటాలగూడ గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లపాటి

## పాఠశాల నుండే ఉన్నత శిఖరాలకు చేరగలం...

### జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





రంగారెడ్డి, జనవరి 31 ( విజన్ ఆంధ్ర) : జిల్లా ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్, పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ గ్రామాన్ని, పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ గారు విజ్ఞప్తి చేశారు. 150 సంవత్సరాల ఈ పాఠశాల గొప్పతనాన్ని

3లో...

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, జనవరి 31 : నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు – నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు.

కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు.

4లో...

## స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి

- కార్యకర్త బలమేంటో ఎన్నికల్లో చూపించాలి...
- అబద్ధాలు చెప్పి చెప్పి... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో మరింత బలహీన పడుతుంది
- 420 హామీలతో కాలం ఎల్లదీస్తున్న కాంగ్రెస్...
- ప్రజలు స్థానిక సంస్థలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారు...
- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

2లో...

## బిసిల హక్కుల కోసమే యుద్ధభేరి

→ బిసి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

4లో...

## సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలవలేదు



- జహీరాబాద్ నేతలతో సమావేశ కెసిఆర్
- అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది
- ఫిబ్రవరి నెలలో భారీ సభ పెడదాం
- పాదయాత్రగా వచ్చిన పరమేశ్వర్ ను అభినందించిన
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

జహీరాబాద్ జనవరి 31 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో రాష్ట్ర మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్

2లో...


## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేరుస్తాం

- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



4లో...

# బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా ఏ శ్రైలజా బాధ్యతలు



మేడిపల్లి,జనవరి31(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా ఏ శైలజా శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. జీహెచ్ఎంసీ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ గా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన జి రామలింగం భువనగిరి మున్సిపాలిటీకి బదిలీ వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు,సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బానోత్ వారి పెళ్లి వేడుక

## - పెళ్లి వేడుకలో పాల్గొన్న బెల్ కంపెనీ మేనేజర్



కారేపల్లి,జనవరి 31(విజన్ ఆంధ్ర): బానోత్ జ్యోధ్యా నాయక్-బుజ్జిల పుత్రిక బానోతు ప్రియాంక వివాహం శుక్రవారం బల్లునగర్ తండాలో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకలో బెల్ కంపెనీ మేనేజర్ గూగులోత్ రవికుమార్ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.తన మేనమామ కూతురైన ప్రియాంక ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అవడంతో సంతోషంగా ఉందని,తండాలోని ప్రతి యువత ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువుల్లో రాణించాలని రవికుమార్ అన్నారు. వీరితోపాటు ఈ వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,తొగర శ్రీను తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# మాల ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయండి

నర్సాపూర్ 31 జనవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గం పరిధిలోని హత్నూర మండల్ మాల ఉద్యోగుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్కన్న కోరారు. హత్నూర మండలం దౌల్తాబాద్ లో మాలల జిల్లా సదస్సు కరపత్రాలను శుక్రవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాలల ఐక్యత,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మాల ఉద్యోగుల సంఘం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి అంబేద్కర్ జిల్లా సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తల్లి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా గౌరవ అధ్యక్షులు వేకల విజయరావు, అనంతరం,శ్రీనివాస్, మోహన్ రాజ్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్

వేములవాడ జనవరి 31 (విజన్ ఆంధ్ర) : ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రోజున స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ హాజరయ్యారు ఫిబ్రవరి 5 6 తేదీలలో జరిగే జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కీలకంగా పోరాటం చేస్తుందని ఈ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన సంఘం ఎస్ఎఫ్ఐ అని ఫిబ్రవరి 5 6 తేదీలలో జరిగే జిల్లా మహాసభలను జిల్లా విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఈ జిల్లాలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలను కర్తవ్యాలు తీర్మానాల రూపంలో రూపొందించుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటించుకోవడానికి ఈ




మహాసభలు వేదిక కాబోతున్నాయని పట్టణంలోని అహంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్ లో మహాసభలు అట్టహాసంగా జరగబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందా అనిల్ మల్లారపు ప్రశాంత్ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి

**కార్యకర్త బలమేంటో ఎన్నికల్లో చూపించాలి...**

**అబద్ధాలు చెప్పి చెప్పి... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో మరింత బలహీన పడుతుంది**

**420 హామీలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్...**

**ప్రజలు స్థానిక సంస్థలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారు...**

**బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు**

వేములవాడ జనవరి 31 (విజన్ ఆంధ్ర) : స్థానిక సంస్థల ఎన్నికలే మన ప్రధాన లక్ష్యం కావాలని వేములవాడ అర్బన్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు

గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి మరింత బలహీన పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని, ప్రతి కార్యకర్త తన బలమేంటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని లక్ష్మీనరసింహారావు గారు అన్నారు.

6 గ్యారంటీల తో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడచిన కాలంలో ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి... చివరికి చేసింది ఏం లేదని, ముఖ్యంగా రైతు భరోసా ఇస్తామని నమ్మబలికి తీరా సమయానికి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఏడది కాలం పూర్తి చేసి.... మరో ఏడాది కాలానికి ఏం చెప్పాలో ఆలోచనలో పడిందన్నారు. ఒకే ఒక్క హామీ అమలు చేసి.. మిగతా గ్యారెంటీ ల సంగతి ఏంటని ప్రశ్నించే కార్యకర్తలను, నాయకులను ఏదో ఒక కారణం చూపి అరెస్టు చేపిస్తున్నారే తప్ప... అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను తక్కువ అంచనా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల బలమేంటో వాళ్ళ









చూపిస్తారన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేసే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యకర్తకు నా వంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. అందరూ కలిసి ఒకచోట చేరి ఈ విధంగా మాట్లాడుకొని సమిష్టిగా రాణిస్తే విజయం మన సొంతమవుతుందన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల రవి, సీనియర్ నాయకులు బూర బాబు, ఆర్ సి రావు, తాజా మాజీ సర్పంచులు రేగులపాటి రాణి, స్వయంప్రభ, వెంకటరమణారావు, రాసురి రాజేశం, జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బి ఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలవలేదు

...మొదటి పేజీ తరువాయి...

శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి, మాజి శాసనసభ్యులు జీవన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమావేశమైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది. ఇన్ని రోజులు నేను మౌనంగా ఉన్న గంభీరంగా చూస్తున్న, నేను కొడితే మామూలుగా ఉండదు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల సంతోషంగా లేరు అని అన్నారు. మళ్లీ కరెంటు కోతలు, మంచినీటి సమస్యలు మొదలైనయ్, పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేటట్లు ఉన్నారు. కాంగ్రెస్ వాళ్ళు పోలింగ్ పెడితే మనకి ఎక్కువ ఓటింగ్ వచ్చింది. నేను ముందే చెప్పాను ప్రజలు వినలేదు అత్యాశకు పోయి కాంగ్రెస్కు ఓటేశారు. రైతుబంధుకి రామ్ రామ్.. దళిత బంధుకి జై భీమ్ అని ఆనాడే చెప్పాను. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్కు ఓటేశారు. రాబోయే రోజుల్లో విజయం మనదే, మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలి. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కండి, భూముల ధరలు అమాంతం పడిపోయాయి అన్నారు. ఫిబ్రవరి నెలలో భారీ సభ పెడదాం మీరంతా తరలిరండి. కాంగ్రెస్ ముస్లింలను ఓట్ల కోసం వాడుకుంటుంది. తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డ మనోడే, ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఉన్నాయి ఎండ బెడుతున్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలవలేదు. కాంగ్రెస్ పాలనపై అంతట అసంతృప్తి, అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచింది. ప్రస్తుతం పథకాలన్నీ గంగలో కలిశాయి, కరోనా టైంలో కూడా రైతుబంధు ఆపలేదు. అనంతరం ఝరాసంగం నుండి పాదయాత్ర గా దాదాపు 140 కిలో మీటర్ల వరకు తన బృందం తనను కలవడానికి వచ్చిన మేధపల్లి మాజి సర్పంచ్ పరమేష్ పాటిల్ ని వారి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు వున్నారు.

# హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఉమ్మడి పాలమూరు ప్రజలకు అధునాతన నాణ్యమైన వైద్యం అందించడమే... సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లక్ష్యం

**→చంపాపేటలో సి బి ఎం హాస్పిటల్ ప్రారంభం**

**→అచ్చంపేట మ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**




అచ్చంపేట జనవరి 31( విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ చంపాపేటలో సి బి ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి , రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ నాయకులు అభిమానులు బంధుమిత్రులులతో కలిసి సిబిఎం హాస్పిటల్‌ను ప్రారంభించడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి మరియు హైదరాబాద్ పరిసర ప్రాంత ప్రజలకు ఈ హాస్పిటల్‌లో అతి తక్కువ ధరకు నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు . సి బి ఎం హాస్పిటల్ గతంలో అచ్చంపేట హైదరాబాద్ కల్వకుర్తిలో హాస్పిటల్లో నిర్వహించ నిర్వహించడం జరిగిందని తెలిపారు..

ప్రస్తుతం హైదరాబాద్ లో ప్రముఖ వైద్యులచే హాస్పిటల్లో వైద్య సేవలు నిర్వహించడం జరుగుతుంది.. నిర్వహించడం జరుగుతుందన్నారు త్వరలో ఈ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ సీఎం రిలీఫ్ , ఇన్సూరెన్స్ మొదలైనటువంటి సదుపాయాలు కూడా ఈ హాస్పిటల్కు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు.. సి బి ఎం మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య సేవలు పూర్తిస్థాయిలో తక్కువ ధరలో నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు

ఈ యొక్క హాస్పిటల్లో కటకం శ్రీనివాస చారి భాగస్వామ్యంతో హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు అచ్చంపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు అభిమానులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# పాఠశాల నుండే ఉన్నత శిఖరాలకు చేరగలం...

...మొదటి పేజీ తరువాయి...

వివరించారు హైదరాబాద్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు గారి లాంటి వారిని ఈ పాఠశాల మనకు అందించింది .

ఎంతోమంది మేధావులను అందించిన పాఠశాల ఇది తెలంగాణలో ఈ గ్రామాన్ని, పాఠశాలను అభివృద్ధి భావితరాలకు ఒక చరిత్రగా అందించాల్సిన అవసరం ఉంది . అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. ందుకే ఈ గ్రామానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందన్నారు. 31 వేల మంది ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామని, పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు. పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉక్కు సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. వైస్ ఛాన్స్ లర్స్ ను నియమించి యూనివర్సిటీలను బలోపేతం చేసుకున్నాం ప్రొఫెసర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు వారి రిటైర్మెంట్ వయసును 65కు పెంచాం బడ్జెట్ లో 7 శాతం బడ్జెట్ ను విద్య కోసం కేటాయించాం , ప్రభుత్వ పాఠశాలల్ని, కళాశాలలను, యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తే అది ప్రజలకు ద్రోహం చేయడమే ,అందుకే విద్య కోసం బడ్జెట్ ని 7 శాతం నుంచి దశలవారీగా 15 శాతం వరకు పెంచుకుంటూ వెళతాం ,సాంకేతిక నైపుణ్యం పెంచి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించుకున్నాం క్రీడల్లో మట్టిలో మాణిక్యాలని వెలికి తీసేందుకు త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించికోబోతున్నాం , హైదరాబాద్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించి పాఠశాలల ప్రతిష్ఠ పెంపొందించాలి. లోపాలను సవరించుకుని విద్యా ప్రమాణాలు పెంచుకుందాం. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల, గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలు

మొగిలిగిద్ద గ్రానానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

గ్రామంలో పాఠశాల నూతన భవనం, గ్రంధాలయ భవన నిర్మాణాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశాం

గ్రామంలో సి.సి. రోడ్ల నిర్మాణాల కోసం(మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) క్రింద రూ.5కోట్ల రూపాయల మంజూరు.

మొగిలిగిద్ద గ్రామ పంచాయతి కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ.50 లక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగింద్నారు.

# కొటాలగూడలో సిసి రోడ్లు శంకుస్థాపన

...మొదటి పేజీ తరువాయి...

రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని రోడ్లన్నింటిని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ కారణంగా గ్రామ అంతర్గత రోడ్లను పూర్తి చేశామని ఆయన తెలిపారు రాకపోకలు సవ్యంగా సాగేందుకు అరహదారి వ్యవస్థ అత్యంత ఆవశ్యకమని ఆయన తెలిపారు. శంకుస్థాపనకు వచ్చిన శాసనసభాపతికి వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ స్వీటు తినిపించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వై అనంతమ్మ పి మల్లయ్య కరంతోట్ రాఘవన్ నాయక్ రాములు నాయక్ బచ్చంగారి వేమారెడ్డి బచ్చంగారి బాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసుకి పట్టు వస్త్రాలు సమర్పించిన వారసులు



నేలకొండపల్లి జనవరి 31(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : నేలకొండపల్లిలో నేటి నుంచి భక్త రామదాసు వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆయనవారసులు కంచర్ల శ్రీనివాసరావు దంపతులు శుక్రవారం పట్టు వస్త్రాలు అర్చకులు రమేష్ కి అందజేశారు.

# నూతన చర్చి ప్రారంభోత్సవం

**- పాల్గొన్న మాజీ చేర్మెన్ వై.నరోత్తం**



జహీరాబాద్ జనవరి 31 (విజన్ఆంధ్ర) : మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీ.ఎస్.ఎస్.సి.సి.డి.సి మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జీసస్ చూపిన సన్మార్గంలో అందరూ నడుచుకోవాలని చర్చిలు ప్రశాంతతకు నిలయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో డి.యస్. సుకుమార్,సి.ప్రకాష్,పాస్టర్ డి.అరుణ్ కుమార్,లే.సెక్రెటరీ రవి కుమార్,వెాజెన్, మాజీ సర్పంచ్ సురేష్, నారాయణ, అంజన్న,జి.నర్సింలు, స్వామిదాస్,నర్సింలు,మల్ శెట్టి,రామ్ శెట్టి, దావీదు, ఎసన్న,సంఘ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పుల కార్యక్రమానికి భారీగా లక్షలాదిగా తరలిరావాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ**



జహీరాబాద్ జనవరి 31 (విజన్ఆంధ్ర) : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు- వెయ్యి గొంతులు కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి మాదిగలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కోహీర్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ పేర్కొన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని ఖానాపూర్, సజ్జాపూర్ గ్రామాలలో నిర్వహించిన లక్ష డప్పులు-వెయ్యి గొంతులు సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాదిగ జాతి అభ్యున్నతి కోసం మాదిగల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మందకృష్ణ మాదిగకు మద్దతుగా మాదిగలందరూ ఫిబ్రవరి 7వ తేదీన సంకన డబ్బు వేసుకొని హైదరాబాదులో నిర్వహించే లక్ష డబ్బులు-వెయ్యి గొంతులు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయానంద్, సుదేశ్‌కుమార్, రమేష్, సునీల్, రాజు, పవన్ కుమార్, ప్రదీప్, జోషప్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల హక్కుల కోసమే యుద్ధభేరి

## బిసి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ



పాలకుర్తి, జనవరి 31(విజన్ ఆంధ్ర): బిసిల హక్కుల కోసమే యుద్ధభేరీ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ బిసి గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. ఫిబ్రవరి 2న హనుమకొండ లోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో జరుగే బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ విజయవంతం చేయాలని డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా, బిసిల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు, బీసీ కులాల రక్షణ, బీసీ హక్కుల సాధన కోసం బిసిలంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘ పట్టణ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

### పొలంలోకి దూసుకు వెళ్లిన ఆర్టీసీ బస్సు..

# తప్పిన పెను ప్రమాదం



వేములవాడ జనవరి 31 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో అదుపుతప్పి ఆర్టీసీ బస్సు వంట పొలంలోకి దూసుకెళ్లింది. ప్రయాణికుల వివరాల ప్రకారం.. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వెళ్తోంది. గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బస్సు బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పంట పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలవయ్యారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేరుస్తాం

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ మండలంలో శుక్రవారం 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గావించారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 80 లక్షల వ్యయంతో దన్నారం నుండి కామారెడ్డిగూడ బిటి రోడ్డు శంకుస్థాపన, కామారెడ్డి గూడలో 13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లిలో 25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కొటాలగూడెం 40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు 195 లక్షలతో పిడబ్లుడి రోడ్డు నుండి కోటలగూడ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 450 లక్షలతో కొత్తగూడ నుండి లాల్ సింగ్ తండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 35 లక్షలతో చేపట్టిన సిద్దులూర్ సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో సభాపతి మాట్లాడుతూ... ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తానని స్పీకర్ అన్నారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా యాదయ్య పదవి బాధ్యతలు స్వీకరణ



అచ్చంపేట జనవరి 31 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా యాదయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసినటువంటి కమిషనర్ శ్యాంసుందర్ బదిలీపై హైదరాబాద్ బడంగ్ పేటకు వెళ్లారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోస్గి నుంచి బదిలీపై అచ్చంపేటకు రావడం జరిగింది ఈ సందర్భంగా నూతన కమీషనర్ యాదయ్య మాట్లాడుతూ అచ్చంపేట నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం

...మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రిబ్యునల్లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విస్మరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు.

ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్, జనవరి 31(విజన్ ఆంధ్ర): తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించగా, శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేయనున్నారు.

ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్గంజ్లో ఉండగా.. కొత్త ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్మెంట్కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు.

అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు వంటి సమస్త సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించనున్నారు.

# వేతనాలు అందక ఉపాధి హామీ సిబ్బంది అవస్థలు

- పెన్ డౌన్ నిర్వహించిన ఉపాధి హామీ సిబ్బంది..
- మండల అభివృద్ధి అధికారికి వినతి...



కారేపల్లి,జనవరి 31(విజన్ ఆంధ్ర) : కారేపల్లి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది పెన్ డౌన్ చేపట్టారు.గత మూడు నెలలుగా సిబ్బందికి వేతనాలు అందకపోవడంతో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సూచనల మేరకు శుక్రవారం విధులను బహిష్కరించారు.బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు.సమస్యలను పరిష్కరించి సకాలంలో వేతనాలు అందేలా కృషి చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు, బిఎఫ్టిలు పార్వతి,వసంత్,నాగేంద్రబాబు, కంప్యూటర్ ఆపరేటర్లు ఖలీల్,అరుణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభమేళాలో తప్పిపోయిన నిర్మల్ వాసులు



నిర్మల్ జనవరి 31 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు కుంభమేళాలో తప్పిపోయారు. కడెం మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన అనుగుల బుచ్చవ్వ, ఉప్పరిగూడెంకు చెందిన బెల్లపు లచ్చవ్వ ఈనెల 20వ తేదీన మహా కుంభమేళాకు యాత్రకు వెళ్లారు. ఈ యాత్రకు 12 మంది వెళ్లగా అక్కడ స్నానానికి వెళ్లే క్రమంలో కడెం మండలానికి చెందిన ఇద్దరు, జగిత్యాలకు చెందిన ఇద్దరు మహిళలు తప్పిపోయారు. వీరి కోసం అక్కడ కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు.

# మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు



## ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

ముత్తారం మండలం కేంద్రంలోని కాసర్లగడ్డ చౌరస్తా వద్ద ఎస్సై గోపతి నరేష్ వాహనాలు తనిఖీ నిర్వహించారు.వాహనం నడిపే వ్యక్తులు మద్యం సేవించి నడపరాదని అన్నారు.ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు.ద్విచక్ర వాహనం నడిపే వారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.

# మంత్రి సీతక్క, జిల్లా నేతలతో కలిసి నాగోబా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

## గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క

ఇంద్రవెల్లి, జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదివాసీల ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్య క్షేత్రం ఆదిలాబద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోని నాగోబా ఆలయంలో శుక్ర వారం గిరిజన దర్బార్ సందర్భంగా రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క తో, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి నేడు నాగోబాను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న మహా జాతరలో భాగంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి తోడ్పాటుకు ప్రభుత్వం తరుపున నిర్వహించే కార్యక్రమానికి గాను మంత్రి సీతక్క , ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , ఎమ్మెల్సీ దండే విట్టల్ , సత్తు మల్లేష్ , తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి హాజరవ్వగా వారికి సాదరంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పార్లమెంటు ఇంచార్జి





ఆత్రం సుగుణక్క, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావు తదితరులతో కలిసి నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట నలిమెల నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వెంకటేష్,కిరణ్,ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

# 'పది' పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జనవరి 31 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మూడుసార్లు హాజరు విధానం ప్రారంభించామన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. వేరే గ్రామాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా బస్సులను నడిపేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న ఐదు రోజులలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ సభలను ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులని ఆహ్వానించాలన్నారు. ఈ సభల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, ఈ ఏడు కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధ%శీ% చేయాలని సూచించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలన్నారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా




చర్యలు తీసుకోవాలని అన్నారు. తరచూ తరగతులకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా బడులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. టి శాట్, తదితర విద్య మాధ్యమాల ద్వారా విద్యార్థులకు సబ్జెక్టులలో మెలకువలను నేర్పించాలన్నారు. త్వరలోనే మండలాలలో విషయ అవగాహన కలిగిన ఉపాధ్యాయులతో అనువైన పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం ద్వారా పరీక్షల్లో ప్రశ్నలు అడిగే విధానం, సమయ వినియోగం, పాత ప్రశ్నాపత్రాల వివరణ, పరీక్షల ఒత్తిడిని అధిగమించుట తదితర అంశాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, డి పి ఓ శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పద్మ, సలోమి కరుణ ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుల దురహంకార హంతకులను కఠినంగా శిక్షించాలి

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ

ఇబ్రహీంపట్నం, జనవరి 31( విజన్ ఆంధ్ర ) : కుల దుహంకార అంతకులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రకటనలో మాట్లాడుతూ.....సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జనవరి 26న కుల దృహాహంకారంతో అత్యగవించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి అత్యాకు పాల్పడిన నరహంతకులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్న వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి, కోట్ల భార్గవి 2024 ఆగష్టు 7న నకిరేకల్ దేవస్థానంలో వివాహం చేసుకున్నారని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని భార్గవి నాయనమ్మ బిక్షమమ్మ సోదరులు నవీన్ వంశీలు గతంలో కూడా పలు మార్లు హత్య చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. పతకం ప్రకారం 26 కృష్ణ స్నేహితుడు బైరి నరేష్ తో కలిసి సూర్యాపేట పిల్లల మర్రి దగ్గరకు తీసుకపోయి భార్గవి సోదరులు నవీన్ వంశీ సాయిలతో కలిసి దారుణంగా హత్యచేశారని తెలిపారు. వీరిని ఎస్సీ, ఎస్టీ హత్య నిరోధక చట్టం



ప్రకారం హంతకులను కఠినంగా శిక్షించి వారిపేరిట వున్న హస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భార్గవి కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## ఆతిథ్యానికి సిద్ధమవుతున్న ఒబేరాయ్ హోటల్స్ సంస్థ



కడప, జనవరి 31 (విజన్ ఆంధ్ర) ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు,రూపొందిస్తుండగామరోవైపు ఒబేరాయ్ సంస్థ ఆతిథ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో గండికోట పర్యాటక అభివృద్ధిలో భాగంగా సుప్రసిద్ధ ఒబేరాయ్ హోటల్ నిర్మాణానికి సంబంధించి.ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జీ, సంబంధిత ప్రాజెక్టు అభివృద్ధి ఏజెన్సీలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"కు అతి చేరువలోనే.జాతీయ రహదార్లు, రైలు మార్గం, విమానయాన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్ని సదుపాయాలతో భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ. అధునాతన,విలాసవంతమైన, ఉల్లాసభరితమైన సదుపాయాలతో.స్టార్ హోటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబేరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే ఆ సంస్థ ప్రతినిధులు, ప్రాజెక్టు కన్సల్టెంట్ ఏజెంట్లతో సమీక్షించడం జరిగిందన్నారు.

ఒబేరాయ్ హోటల్స్ ఏర్పాటులో భాగంగా ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారు. వీటితోపాటు.పర్యటకంలో ప్రత్యేక ఆకర్షణనిచ్చే వ్యూ పాయిట్స్, వివిధ రకాల క్రీడా ప్రాంగణాలు, జిమ్, స్విమ్మింగ్ పూల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే జోన్, ల్యాండ్ స్కెపింగ్, లైటింగ్, సీటింగ్, లాంటి రిజర్వాయర్ లో వాటర్ జెట్టీలు, బోటింగ్ వంటి సదుపాయాల కల్పన కోసం రూపొందించిన ప్రణాళికలను.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒబేరాయ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వివరించారు. అనంతరం సంబందిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ తో పాటు ఒబేరాయ్ హోటల్ గ్రూప్స్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ నహర్ జి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఏపీటిడిసి ఎస్.ఈ. ఈశ్వరయ్య, ఎస్టేట్ ఆఫీసర్ రాంప్రసాద్, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఇరిగేషన్ అధికారులు, కన్సల్టెంట్స్ శివ, సాజిద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభ మేళా లో నలుగురు మహిళల ఆచూకీ గల్లంతు

## వెతికేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులు





నిర్మల్ జనవరి 31 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తెలంగాణ నుండి కుంభమేళాకు వెళ్లిన నలుగురు మహిళల ఆచూకీ తెలియటం లేదు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. కోట్లాదిమంది భక్తులు తరలివచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. కాగా గత మంగళవారం అర్ధరాత్రి జరిగిన తొక్కిసలాటలో 30 మంది దర్మరణం చెందారు. వందమందికి పైగా గాయాల పాలయ్యారు. ఈ ఘటనకు ముందే జగిత్యాలకు చెందిన ఇద్దరు, నిర్మల్ జిల్లా కడెంకు చెందిన ఇద్దరు మహిళలు కుంభమేళాకు చేరుకున్నారు. జగిత్యాల విద్యానగర్‌కు చెందిన నర్సవ్వ (55), కొత్తవాడకు చెందిన రాజవ్వ (55), కడెంకు చెందిన బుచ్చవ్వ (65) అక్కా చెల్లెళ్లు. కడెంకు చెందిన సత్తవ్వ (55) బుచ్చవ్వకు వియ్యంకురాలు అవుతుంది. వీరితోపాటు మరో ఏడుగురు మహిళలు కలిసి మొత్తం 11 మంది ఈ నెల 20న కుంభమేళాకు తరలి వెళ్లారు. శుక్రవారం ఉదయం నుంచి ఈ నలుగురు మహిళలు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో అందుబాటులో లేరు. మిగతా మహిళలు క్షేమంగా ఉన్నారు. వీరి నుంచి విడిపోయిన నలుగురు మహిళలు ప్రస్తుతం ఎక్కడ, ఎలా ఉన్నారో తెలియడంలేదు. వీరి ఆచూకీ కోసం కడెం, జగిత్యాల నుంచి కుటుంబ సభ్యులు కుంభమేళా బయలుదేరి వెళ్లారు.





# రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిద్దాం – ప్రమాదాలను అరికడదాం

## డా.,, కె.వెంకట సుబ్బారెడ్డి



బద్వేలు, జనవరి 31 బద్వేలు పట్టణంలోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ కే వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో %చీ.నా.నా%.(జాతీయ సేవ పథకం) ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత నిబంధనల కార్యక్రమములో ముఖ్య అతిధులుగా బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ యం.రాజగోపాల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుమీద వాహనములు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో పాటు మద్యం సేవించకూడదని అన్నారు అనంతరం బద్వేలు మోటారు వాహనముల తనిఖీ అధికారి( %వీఎ×%) వి.శేఖర రావు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా , మైనర్లు వాహనాలు నడిపే నడపకూడదని,వాహనాలులు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు,ప్రమాదాలు జరిగిన చోట వీడియోలు తియ్యడం మానివేసి,క్షతగాత్రులకు మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్సకు, సంభందించిన సహాయసహకారాలు అందించాలని తెలియజేశారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువకులు వాహనాలు నడిపేటప్పుడు తు.చ. తప్పకుండా రోడ్డు నియమనిబంధనలు పాటించాలని,రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు, ఈ కార్యక్రమములో %చీ.నా.నా%. సమన్వయ కర్తలు డా.యం.దొరస్వామి నాయక్,సి.హెచ్.ఈశ్వరయ్య, ఇ.మహేష్,మరియు ఇతర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర వీరులకు నివాళులు అర్పించిన జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .

ఇంద్రవెల్లి , జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద.... జల్ ,జంగల్,జమీన్ నినదించి హక్కుల కోసం పోరాడి అమరులైన ఇంద్రవెల్లి ఆదివాసి వీరులకు జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క ,ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విట్టల్ , కరీంనగర్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్ ,మాజీ ఎంపీ సోయం బాపురావు ,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ ,ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో ప్రత్యేక పూజలు

## నాగోబా ను మంత్రి సీతక్కతో కలిసి దర్శించుకున్న కంది శ్రీనివాస్ రెడ్డి

## శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు బహుకరించిన ఆలయ నిర్వాహకులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (విసన్ ఆంధ్ర) ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కేస్లాపూర్ నాగోబాను దర్శించుకున్నారు.జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క , ఎమ్మెల్సీ దండె విఠల్ , ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జీసీసీ చైర్మన్ కొట్నాక్ తిరుపతి, టీపీసీసీ కార్యదర్శి కరీంనగర్ జిల్లా గ్రాంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మల్లేష్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బోథ్ ఇంచార్జి ఆడె గజేందర్ , మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మహిళానాయకురాలు ఆత్రం సుగుణ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి వారికి సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి నాగోబా జ్ఞాపికలను బహుకరించారు.తీర్ధ ప్రసాదాలు అందించారు.అనంతరం నాగోబా దర్బార్ కు హాజరయ్యారు.అంతకు ముందు ఉట్నూర్ లో ఆత్రం సుగుణ నివాసంలో మంత్రి సీతక్కను కలుసుకుని ఇంద్రవెల్లి అమరుల వీరుల స్థూపాన్ని సందర్శించారు.అమరులను నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , జంగు పటేల్, దుర్గం శేఖర్ , దేరా కృష్ణా రెడ్డి , జాంటీ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు

## ఈదమ్మ తల్లి నూతనవిగ్రహ ప్రతిష్టలో మొక్కలు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు

## ఈదమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టలో కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు

## ఆలయాన్ని నిర్మించిన, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విజయమ్మ దంపతులను అభినందించిన కొల్లాపూర్ నియోజక వర్గం ప్రజలు




కొల్లాపూర్ /విజన్ ఆంధ్ర డిసెంబర్ 31 కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గ్రామ శివారులో ఈదమ్మ తల్లి ఆలయం ఉంది , గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని గ్రామ పెద్దలు నిర్మించారు, ప్రతి సంవత్సరం కొల్లాపూర్ తాలూకా ప్రజలు ఈదమ్మ తల్లికి బోనాలతో వెళ్లి మొక్కలు చెల్లించుకుంటారు. అయితే దాదాపు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయం చిన్నదిగా ఉండి శిథిలావస్థకు చేరడంతో, ఈదమ్మ తల్లి ఆలయాన్ని చూసి చెల్లించి పోయిన మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ విజయమ్మ దంపతులు కొల్లాపూర్ తాలూకా ప్రజల కోరిక మేరకు నూతన ఆలయం నిర్మించడం కోసం ముందుకు వచ్చారు. ఆలయ నిర్మాణం కోసం కోటి రూపాయలతో ఆలయ పునర్ నిర్మాణం చేసి హెూమం, విగ్రహ ప్రతిష్టాపన పనులను జరిపించడానికి హర్షవర్ధన్ రెడ్డి దంపతులు వచ్చారు. దాదాపు కోటి రూపాయల పైన ఆలయానికి వాళ్లు సహకారంగా ఇచ్చి నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈదమ్మ తల్లి విగ్రహాన్ని మహాబలిపురంలోని పవిత్రమైన కృష్ణ శీలతో తయారు చేయించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు రోజుల కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు పాల్గొని కొల్లాపూర్ తాలూకా ప్రజల,,,రైతుల సుఖసంతోషాల కోసం అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అలాగే బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో అమ్మవారిని కొల్లాపూర్ పురావీధుల్లో ఊరేగింపు చేస్తుంటే ప్రజలు తమ ఇండ్ల ముందు నుండి అమ్మవారి ఆశీర్వాదం అందుకున్నారు. శుక్రవారం వేద పండితుల మంత్రాలతో హెూమం చేస్తూ ఆలయంలో ఈదమ్మ తల్లి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, తాజా లు, మాజీలు ప్రజా ప్రతినిధులు అధికారులు, పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొల్లాపూర్ ప్రాంత ప్రజలు శిథిలావస్థకు చేరిన ఈదమ్మ తల్లి ఆలయం గురించి నా దృష్టికి తీసుకువచ్చారని ,ఈ ఆలయం దాదాపు 100 సంవత్సరాల క్రితం నిర్మించింది అని అమ్మవారి ఆలయం చిన్నదిగా ఉంది కావున ,నన్ను నూతన ఆలయాన్ని కట్టించాలని కొల్లాపూర్ తాలూకా ప్రజల అడగగా నేను అమ్మవారి నూతన ఆలయం నిర్మాణం కోసం ముందుకు వచ్చి నూతన ఆలయాన్ని నిర్మించామని,అలాగే నూతన ఈదమ్మ తల్లి విగ్రహాన్ని తెప్పించి ప్రాణ ప్రతిష్ట చేయించామని, ఈదమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ఈ కొల్లాపూర్ ప్రాంత రైతులపై, ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బీరం దంపతులు అమ్మవారిని వేడుకున్నారు. అలాగే ప్రజల సంతోషమే తమకు ముఖ్యమని వాళ్లు అడిగిన కోరిక మేరకు ఈదమ్మ తల్లి నూతన గుడి నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చామని, ఇంకా ఈ ఆలయం విషయంలో తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు అన్నారు. మూడు రోజుల పూజా, అమ్మవారి ఊరేగింపు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జటప్రోలు సంస్థాన రాజావారు సురభి భోంచేస్తులు ఆదిత్య లక్ష్మణరావు, కొల్లాపూర్ ప్రాంత ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులకు అధికారులకు పోలీసులకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సింగిల్ విండో మాజి అద్యక్షుడు సంకపురం రాముడు



అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో శుక్రవారం బి అర్ యస్.పార్టి కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజి అద్యక్షుడు సంకపురం రాముడు చేతులమీదుగా విజన్ ఆంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక అలంపూర్ ఇన్చార్జి టి.వీరన్న, జర్నలిస్ట్ మిత్రులు, భాస్కర్,మహేంద్ర, మునిస్వామి,శ్రీకాంత్,బి అర్ యస్.పార్టి నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 5న కొండనాగుల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




అచ్చంపేట జనవరి 31 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని కొండనాగుల శ్రీ ఉ మామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల ఐదవ తేదీన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి తెలిపారు పాక్స్ కన్ కంపెనీ , కొంగరకలాన్ హైదరాబాద్ వారు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు ఇందులో 1000 మందికి ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ వేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతులు మహిళలు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు మరిన్ని వివరాలకు 9010600235..9075055878 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు ఈనెల 5న బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు పదవ తరగతి ఇంటర్ ఐటిఐ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు ఉద్యోగ మేళలో పాల్గొనేవారు సర్టిఫికెట్స్ జిరాక్స్ పత్రాలతో రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు బ్యాంక్ అకౌంటు జిరాక్స్ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని ఇట్టి జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని ప్రిన్సిపాల్ తెలిపారు

# రోడ్డు భద్రత కమిటీ మత్తు పదార్థాల వినియోగ లేదా నివారణకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి31 : శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..

జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంతం చెయ్యాలని ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని పోలిస్ అదికారులకు తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని సూచించారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల ముందు డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారి గుర్చి తెలియడానికి టోల్ ఫ్రి నం. 1908 డయల్ చెయ్యాలని మరియు జిల్లా అసుపత్రి లో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గూర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి,జిల్లా వైద్యాధికారి డా. పల్వన్ కుమార్, డీడబ్ల్యూవో లక్ష్మి కాంత్ రెడ్డి, డిఎఓ రాధిక, సిద్దిపేట గజ్వేల్ హుస్నాబాద్ ఎసిపిలు మధు, పురుషోత్తం, సతీష్, ఇన్స్పెక్టర్ సిసిఎంబి రామకృష్ణ, ట్రాపిక్ సిఐ గజ్వేల్ మురళి, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ ఎఎం మహేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జక్రాన్‌పల్లి పీ.హెచ్.సీ

# ఆకస్మికంగా తనిఖీ

### సుద్దపల్లి రెసిడెన్షియల్ స్కూల్, సుద్దులం జెడ్పీ హైస్కూల్ సందర్శన

నిజామాబాద్, జనవరి 31 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం ఆయన జక్రాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, అందుబాటులో లేని వారి గురించి ఆరా తీశారు. వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరికరాలను పరిశీలించి, సీబీపీ మెషిన్ వినియోగంలో ఉందా అని సిబ్బందిని ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్ ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

**ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

అనంతరం కలెక్టర్ డిచ్పల్లి మండలం సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, సుద్దులంలోని జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. సుద్దపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కూరగాయలు సక్రమంగా భద్రపర్చకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. సుద్దులం జెడ్పీ హైస్కూల్ లో తాగునీటి వసతి, కిచెన్ షెడ్ టాయిలెట్స్, క్రీడా మైదానం తదితర వాటిని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందాయా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు అసంపూర్తిగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. గతేడాది టెన్త్ లో వచ్చిన ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూటికి నూరు శాతం రిజల్ట్ సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర): యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ
యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని, ఆ దిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని,రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా మీదుగా వెళుతున్న బస్సులను, ఇతర వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు.
ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాస రావు, డీడబ్ల్యుఓ సునంద, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్, సిఐ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి జనవరి 31 : తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యులను నియమించారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్.ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రం అందజేశారు ప్రతాపగిరి విజయ్ కుమార్.అనంతరం
విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ గానే కాకుండా వివిధ రంగాల్లో తమ కుల సంఘంలో,బిసి కుల సంఘాల్లోని సభ్యులను కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న సింగోజు మురళీకృష్ణ ఆచార్యులని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించామని తెలియజేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రాజ్యాధికారంలో వాటా కోరకు బలమైన ఉద్యమాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా బీసీల లెక్కలు తీసి కులాల వారీగా వారి జనాభా ను ప్రకటించాలని జనాభా దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాల వారీగా రిజర్వేషన్స్ కల్పించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారిని కోరారు.అనంతరం సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా



నియమించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కు వారి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తను శాయశక్తుల కృషిచేసి తన బీసీ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వాసురి ఎల్లయ్య పాల్గొన్నారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలి

### మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉదయభాస్కర్

**డ్రైవర్లను సన్మానిస్తున్న ఎస్సై ఉదయభాస్కర్,డీఎం కవిత**

మేడిపల్లి,జనవరి 31(విజన్ ఆంధ్ర) : ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయభాస్కర్ తెలిపారు.శుక్రవారం చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా మహోత్సవాల ముగింపు కార్యక్రమం మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయభాస్కర్ పాల్గొన్ని ఉత్తమ డ్రైవర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపటం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రైవర్లు మానసిక



ప్రశాంతతతో విధులు నిర్వర్తించాలన్నారు.చరవాణి,మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలలో ప్రయాణించే అందరి ప్రాణాలు డ్రైవర్ల చేతులలో ఉంటాయని, అలాంటి డ్రైవర్ నిరంతరం అప్రమత్తత, బాధ్యతతో పని చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) : జములమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జములమ్మ బ్రహ్మోత్సవములపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి ఎక్కువ మంది వస్తారని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని, ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని ఈఓ కు ఆదేశించారు. తహాశీల్దార్ కు అన్ని శాఖల సమన్వయానికి వాట్స్ యాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఆలయ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటుకు ప్రజా ఆరోగ్య ఇంజనీర్ల సహాయంతో చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై దుకాణదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జములమ్మ బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.గద్వాల నుండి ఎర్రవల్లి వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా సంఘటనలు జరుగకుండా ఉండేందుకు డైవర్షన్ చేసి, అక్కడ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, ఈఓ పురేందర్, గద్వాల తహాశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎక్సైజ్ అధికారి వీరేశ లింగం, గద్వాల సిఐ శ్రీను, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

### ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి




మేడిపల్లి,జనవరి31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్ ఆద్వర్యంలో పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యా రంగంలో సంఘటిత చైతన్యం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరచడం అవసరమన్నారు.విద్యార్థులు చదువుతో పాటు సమాజహితానికి దోహదపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు కొత్తపేట సాయికుమార్, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరస్పరంగా హిందూ, ముస్లిం మనోభావాలను గౌరవించుకోవాలి

### అగ్రహారంలో జరిగిన ఘటన దురదృష్టకరం

### వేములవాడ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాష




వేములవాడ జనవరి 31 (విజన్ ఆంధ్ర) ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు. వేములవాడ పట్టణంలోని మహమ్మదీయ మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయ%శీ% వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమనీ, అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ పాషా, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రహ్మాన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన అయిజ తహాశీల్దార్ ఎన్ జ్యోతి



అలంపూర్ జనవరి 31 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను తహశీల్దార్ ఎన్ జ్యోతి చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భముగా అమె మాట్లాడుతూ విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక యాజమాన్యముకు సిబ్బందికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సర ఇలాగే దిన దినాభి వృద్ధి చెందాలని, ప్రజలకు వార్తల విషయంలో ముందుండాలని అన్నారు. ప్రజలకు ప్రతీ సమాచారం అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ఆదరాభిమానాలు పొందాలని విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక అలంపూర్ నియోజకవర్గ జర్నలిస్ట్ తెలుగు వీరన్న కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అవినీతి పరుల గుండెల్లో పరుగులు పెట్టిస్తూ ఎప్పటి కప్పుడు ప్రజలకు వార్తలను అందిస్తున్న విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దరన్న జీవితమే ఒక పోరాటం

## ఘనంగా గద్దరన్న జయంతి వేడుకలు:

### అయిజ మహానాడు నాయకులు



అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) :అయిజ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్లో శుక్రవారం ప్రజా యుద్ధ నౌక గద్దరన్న జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు,అనంతరం గద్దరన్న ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ముందుగా గద్దరన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు పాలభిషేకం చేశారు. అదేవిధంగా జనవరి 31న ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజాన్ని చైతన్యం చేసేందుకు గజ్జెకట్టి గళం విప్పిన గొప్పవ్యక్తి గద్దర్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢ నమ్మకాలతో దేశాన్ని పాలించాలని చూస్తున్నారని,దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. కాని గద్దర్ బ్రతికుంటే బీజేపీ ఇచ్చే పద్మశ్రీ అవార్డును తిరస్కరించే వాడన్నారు. దేశంలో 50 కోట్ల మంది గుర్తుంచుకున్న గద్దర్ కు బీజేపీ ప్రభుత్వం చెడ్డపేరు తీసుకురావాలని చూస్తుందని,దీన్ని తాము ఖండిస్తున్నామన్నారు. గద్దర్ జీవితం అంతా ప్రజల కోసం, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పని చేశాడన్నారు.

గద్దర్ 77వ జయంతిని పార్టీలకు రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయడం సంతోషకరంగా ఉందని రాజ్యాంగ పరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే ఆ అవార్డులు తిరస్కరించారన్నారు. గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి,గాయకుడు గద్దర్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాల మల్లికార్జున, మాల మహానాడు మండల అధ్యక్షుడు మాల శివరాజ్, మాల కృష్ణ, మాల నాగరాజ్, సి వీరేష్,దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి ఆర్ శ్రీకాంత్, మహేంద్ర, మునిస్వామి, సురేష్,రవి, పరమేష్, మధు,వీరేష్, తిరుమలేష్, శివ, సాయి, మాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి సెక్రటరీ డాక్టర్ సంపత్ కుమార్ కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలి:

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏక్లాస్ పురం రాజు



అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏక్లాస్ పురం రాజు మాట్లాడుతూ

మార్చ్ 29న ఖాళీ కానున్న 8.సీట్లు పట్టభద్రుల స్థానంలో ఎస్సీ కోట కింద ఏఐసీసీ డాక్టర్ రస్ ఏ. సంపత్ కుమార్ కి ఎమ్మెల్సీ ఇవ్వాలని , కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీ కష్ట కాలంలో అహర్నిశలు కష్టపడిన వ్యక్తి డాక్టర్ సంపత్ కుమార్, అటువంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వడం న్యాయమైంది గా మేం భావిస్తున్నామని తెలిపారు. దేశ రాజకీయంలోనే కాంగ్రెస్ పార్టీ పెద్దలతో మంచి పరిచయం ఉన్న వ్యక్తిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలోనే చురుకైన వ్యక్తిగా సంపత్ కుమార్ ఉన్నారు, కావున పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో ధర్నాలు దీక్షలు రాస్తారోకలు చేసి పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అసెంబ్లీ టైగర్ గా పేరు గాంచిన అలంపూర్ ముద్దుబిడ్డ చతిస్గడ్ ఇంచార్జి ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ యస్ ఏ . సంపత్ కుమార్ కి ఇప్పుడు ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి ఎస్సీ కోటలో సంపత్ కుమార్ ని నియమించి మంత్రి పదవి ఇవ్వాలని నడిగడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఏకైక అభిప్రాయం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయుడు, అబ్రహం, వేణిసోంపురం. రవి తూకుంట, అలిపిరి ప్రతాప్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్, కొత్తపల్లి పి. శాంసన్, ఏసన్న, తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ కొత్త పురపాలిక కమిషనర్ గా చంద్రశేఖర రావు




అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) అలంపూర్ పురపాలిక నూతన కమిషనర్ గా చంద్రశేఖర రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి కమిషనర్ గా రాజయ్య కొనసాగుతున్నాడు. ఆయన స్థానంలో సెక్రటేరియట్ లో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రావు ప్రమోషన్ పై అలంపూర్ పురపాలక కమిషనర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సెయింట్ జూడ్స్ పాఠశాలలో ఘనంగా 61 వ వార్షికోత్సవ వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ పట్టణంలోని సెయింట్ జూడ్స్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సెయింట్ జోసెఫ్ ప్రావిన్స్ హైదరాబాద్ రెవరెండ్ సిస్టర్ మార్గరెట్ మేరీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా, వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్ధ సుధాకర్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ రషీద్, సిస్టర్ డాక్టర్ వేలంగిని కుమారి సిఎస్ఏ ప్రొవిన్షియల్ కౌన్సిలర్ సెయింట్ జోసెఫ్ ప్రావిన్స్ హైదరాబాద్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ఆట పాటలతో నృత్యాలతో అందరినీ అలరించారు. అతిధులుగా విచ్చేసిన ముఖ్యులు అందరూ ఉపన్యసించి విద్యార్థులను



అభినందించారు. విద్య యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించు కోవాలని సూచించారు.

# ధ్యానంతోనే రోగాలకు విముక్తి

### పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు

కారేపల్లి,జనవరి31 (విజన్ ఆంధ్ర) సాత్విక ఆహారంతో మెరుగైన జీవనం లభిస్తుందని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి లో విశ్వశాంతి కై మహాకరుణ సద్భావన శాంతి ర్యాలీని ముక్క సీతారాములు స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవులు ఆచరించవలసిన అత్యంత ఉదాత్తమైన, మహోన్నతమైన ధర్మం అహింస అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలకు ఇచ్చిన మహా అద్భుత బహుమతి అహింస పరమోధర్మ అనే సూత్రమని పేర్కొన్నారు. ధర్మాన్ని నీ వాచరిస్తే నీ ఆచరించిన ధర్మం నిన్ను కాపాడుతుందని ఆ విధంగా జీవించాలన్నారు. శాకాహారులుగా మనుషులంతా జీవించాలని,ధ్యానం వల్ల అనేకమైన రోగాలు నయమైనట్లు వైద్యరంగం తెలిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు శాఖాహార విధానం,ధ్యానమార్గంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి శైలజ,కే అనంత ప్రసాద్,సీతయ్య, ప్రసాద్,రమేష్,శ్రీలక్ష్మి, భారతి,ఖమ్మం గోదాదేవి, ఇల్లందు పట్టాభి రామారావు,కొత్తగూడెం 108 సదన్ పిరమిడ్స్ మాస్టర్స్,తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ కి ఘన నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి

గద్వాల జనవరి 31 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోరాటంలో తన ఆట పాటలతో ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో గద్దర్ చిత్రపటాన్నికి గద్వాల తాలూకా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు ఘన నివాళులర్పించారు. అనంతరం ధరూర్ రవి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి



రామకృష్ణ, కేఎంఎస్ శ్రవణ్ కుమార్, ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ధోని ఆంజనేయులు, జమ్మిచేడు రాము, బిల్డర్ రామకృష్ణ, వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు.



## ముదిరాజుల మహాసభను విజయవంతం చేయాలి

నర్సాపూర్ 31జనవరి (విజన్‌ఆంధ్ర) నియోజకవర్గ పరిధిలో ని బోర్పట్ల గ్రామంలో శుక్రవారం నాడు ముదిరాజ్ కులస్తుల ముఖ్య కార్యకర్తల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నెల 5న నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో జరిగే ముదిరాజుల మహాసభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంక్షేమ సమితి నాయకులు కోరారు. ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ ముదిరాజులు ఏకతాటిపై నిలబడి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు.అదేవిధంగా ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏ గ్రూప్లో చేర్చే వరకు ఐక్యమత్యంతో పోరాడాలన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం లోని సాయి కృష్ణ గార్డెన్లో ఈనెల 5న నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ఆంజనేయులు, కృష్ణ, సంతోష్, రాజేందర్, ఆ గమయ్య, నరేందర,రవికుమార్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా గోపూజ కుంకుమ పూజ నిర్వహించిన వాసవి క్లబ్

నేలకొండపల్లి జనవరి 31( విజన్ ఆంధ్ర) ప్రతినిధి : వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం మాఘ శుద్ధ విదియ శుక్రవారం గోవు పూజ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ రేగూరి హనుమంతరావు. వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు నాగబండి శ్రీనివాసరావు. 2023 నేలకొండపల్లి అధ్యక్షుడు. బొనగిరి రామ శేషయ్య , 20-20 వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త క్రాంతి కిరణ్, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షుడు కొత్త శారద, వనిత భక్తరామదాసు నెలకొండపల్లి అధ్యక్షుడు కొత్త నవ్య.వాసవి క్లబ్ ముదిగొండ అధ్యక్షుడు. గుండా అంజయ్య, వాసవి క్లబ్ వనిత ముదిగొండ అధ్యక్షులు ఓరుగంటి వరలక్ష్మి, అధ్యక్షతన గోపూజ కుంకుమ పూజలు స్థానిక నేలకొండపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలు పాల్గొని గోపూజ కుంకుమ పూజ నిర్వహించారు.



## ఘనంగావాసవి భవన్ కళ్యాణ మండపం పాలకవర్గ ప్రమాణ స్వీకారం

నేలకొండపల్లి జనవరి 31(విజన్ ఆంధ్ర) ప్రతినిధి నేలకొండపల్లి వాసవి భవన్ కళ్యాణ మండపం పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా మాటూరు సుబ్రహ్మణ్యం ప్రమాణస్వీకారం చేశారు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథి.ఆర్యవైశ్య సంఘం మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనమర్తి సీతా చంద్రరావు.కార్యదర్శులు దోన పాటి అచ్యుతరామయ్య.బోనగిరి రామసేనయ్య. కోశాధికారిగా ఎర్ర నాగేశ్వరరావు. ఉపాధ్యక్షులు రేగురి వాసవి , దోసపాటి కల్పన, తెల్లాకుల జయశ్రీ, గల్లా జనార్ధన్, సహాయ కార్యదర్శిలు, సహాయ కోశాధికారులు, కార్యవర్గ సభ్యులు 27 మంది ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు మాజీ జిల్లా అధ్యక్షులువనమా వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షులురేగూరి హనుమంతరావు, మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు, వంగవీటి నాగేశ్వరరావు, గల్లా జగన్మోహన్రావు, రాయపూడి నాగేశ్వరరావు, నారాయణరావు, తెల్లాకుల అశోక్, కొత్త వేణుబాబు, అయ్యప్ప శ్రీను, దేవరశెట్టి వెంకటేశ్వర్లు వాసవి భవన్ మెంబర్స్ మరియు



ఆర్యవైశ్య సభ్యులు 300 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వాసవి భవన్అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కళ్యాణ మండపాన్ని అతి త్వరలో డెవలప్మెంట్ చేస్తానని ప్రతి సామాన్యునికి అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం ఆర్యవైశ్యుల చేత ఏర్పాటు చేపిస్తానని అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు .తనకు ఏకగ్రీవంగా ఎన్నికకు అవకాశం ఇచ్చిన వాసవి భవన్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# గురుకులంలో వైద్య శిబిరం

### విద్యార్థులకు పరీక్షలు మందులు పంపిణీ ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్



నేలకొండపల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర) ప్రతినిధి మండలంలోని సింగారెడ్డిపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం పిహెచ్సి వైద్యాధికారి ఆర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పల్లె దవాఖాన డాక్టర్లు వైద్య శిబిరం నిర్వహించారు. పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టరు మాధవి విద్యార్థులకు చిన్నచిన్న రుగ్మతలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ మాధవి విద్యార్థులకు ఆరోగ్య విద్యను బోధించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారి ఆర్ శ్రావణ్ కుమార్ పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ మాధవి మాట్లాడుతూ పరీక్షల సమయములో విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా మానసిక ఒత్తిడి అనిపిస్తే వెంటనే 14416 టోల్ ఫ్రీ నంబర్ కు చేయాలన్నారు. ఫిబ్రవరి 10వ తారీఖున జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ ఆల్బెండొజోల్ 400ఎంజి మాత్రలను తప్పకుండా మింగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మానసిక, ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. కుష్ట వ్యాధి ఎలా వస్తుంది? వ్యాధి లక్షణాలు,తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. రాగి వర్ణంలో మొద్దు బారిన మచ్చలు ఉంటే వెంటనే ఆశ కార్యకర్త ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అటువంటి వారికి వ్యాధి పరమైన పరీక్షలు నిర్వహిస్తామని కుష్ట వ్యాధి నిర్ధారణ అయితే మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి పద్మావతి, హెచ్ఈఓ లు వీరన్న, చంద్రశేఖర్ రావు, హెల్త్ సూపర్వైజర్ దివ్య, సిస్టర్ రాణి, ఆశా కార్యకర్త సుభద్ర పాల్గొన్నారు.

# యాచకుడైన పేపర్ బాయ్ నీ ఏం.యెల్.సీ.గా గెలిపిద్దం - రాష్ట్ర నాయకులు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సీ) జనవరి 31:- నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ గడ్డ లో జన్మించి యాచక వృత్తి చేస్తూ పేపర్ బాయ్ గా చేసి ఎస్. ఐ ఉద్యోగంలో చేరి డి.ఎస్.పీ గా రాజీనామా చేసిన మదానం గంగాధర్ ను గ్రాడ్యుయేట్ ఏం.యెల్.సీ గా గెలిపించాలని తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్టు, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్ ,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ ఉట్నూర్ సత్య గౌడ్,సెక్రటరీ జనరల్ బి.ఆర్. నర్సింగ్ రావు శుక్ర వారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పట్టా బద్రులకు విజ్ఞప్తి చేశారు.నిజామాబాద్,కరీంనగర్ ఆదిలాబాద్,మెదక్ గ్రాడ్యుయేట్ ఏం.యెల్.సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నరని,పై జిల్లాలో పని చేస్తున్న పోలీసు సోదరులకు మరియు పట్టా బద్రులు ఓటుకు నోటుకు అమ్ముడు పోకుండా విలువైన "ఓటు" అనే అస్త్రంతో నేటి రాజు" క్రియా " కీయ వ్యవస్థ ను పూర్తిగా మార్చి వేసేందుకు ప్రతి ఒక్క విద్యవ%శీ%తుడు ఆలోచన చేసి మొదటి ప్రాధాన్యత ఓటును మాదనం గంగాధర్ కే వేయాలని సత్యగౌడ్, నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.ఇది ఇలా ఉండగా 1984-85 లో మాజి ముఖ్య మంత్రి నందమూరి తరక రామా రావు హయంలో నెలకు 398/- కన్సాలిడేటెడ్ వేతనంతో ప్రతి ప్రైమరీ,ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు వ్యాయమ ఉపాధ్యాయులు నియమించి నాటి నిరుద్యోగ సమస్యను టెర్పిగా నేడు అట్టి ఉపాద్యాయులు ఎన్.టి.ఆర్.ను



దేవునిగా కొలుస్తున్నారని ఇదే విషయాన్ని మాదానం గంగాధర్ గుర్తు చేస్తూ తనని ఏం.యెల్.సీ గా గెలిపిస్తే ప్రభుత్వా ముఖ్య మంత్రి ఉన్నత అధికారులతో సంప్రదించి తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుక వెల్లి రాష్ట్రంలోని ప్రతి ప్రైమరీ, ఉచ్చతర,ఉన్నత పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నెలకు 5,000/- నుండి 25,000/- వరకు కన్సాలిడేటెడ్ వేతనంతో సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో పాటు వ్యాయమ ఉపాధ్యాయుల్ని నియమించడానికి కృషి చేస్తానని ఏం.యెల్.సీ అభ్యర్థి మధానం గంగాధర్ హామీ ఇచ్చారని సత్యగౌడ్,నర్సింగ్ రావు వివరించారు.ఇది ఇలా ఉండగా నీళ్ళు నిధులు ఉద్యోగాలు వస్తాయని ఆశతో తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణ పోరాటంలో వ్యాయమ నిరుద్యోగులు రోడ్ల మీద కబడ్డీ, ఖో - ఖో వాలీ బాల్ క్రీడలు ఆడి ఉద్యమాలు చేశారని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో వ్యాయమ నిరుద్యోగులను నియమించకుండ నిర్లక్ష్యం చేశారని ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయమ విద్య డిప్లొమా చేసిన వారు 45,763 మంది కాగ వ్యాయామంలో డిగ్రీ చేసిన వారు 32,765 ,మరియు వ్యాయామంలో పీ.జి చేసిన వారు 17,223 మంది నిరుద్యోగులుగా ఉన్నారని పైగా వ్యాయమ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక వయస్సు మీరి పోతున్నారని

జాతీయ వ్యాయమ విద్య మైత్రి సంగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బి. లింబేష్ ఏం.యెల్. సీ గా పోటీ చేస్తున్న అభ్యర్థి మధనం గంగాధర్ కు విజ్ఞప్తి చేస్తూ గుర్తు చేసారు. మధనం గంగాధర్ స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఖాళీ పోస్టుల భర్తీపై రాష్ట్ర కౌన్సిల్ లో గళం విప్పడానికి మధనం గంగాధర్ సిద్దమై ఉన్నారని, పేదల కష్టం ఏలా ఉంటుందో స్వయంగా అనుభవించి వీధుల్లో యాచక వృత్తిని కొనసాగిన మహోన్నత మనిషి నేడు డి.ఎస్.పీ ఉద్యోగాన్ని వదిలి ఏం.యెల్.సీ గా పోటీలో ఉన్నారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.కావున నిజామాబాద్, కరీంనగర ఆదిలాబాద్, జిల్లాలోని మేధావులు,ఉద్యోగులు పోలీసు సోదర సోదరీమణులు, గ్రాడ్యుయేట్ లు ఓటుకు నోటు, కేజీ మటన్,చికెన్ విందు వినోదాలకు అమ్ముడు పోకుండా ఆత్మ సాక్షిగా ఒక యాచకుడు, పేపర్ బాయ్ నీ ఏం.యెల్.సీ.గా గెలిపించాలని ఉట్నూర్ సత్య గౌడ్, బి.ఆర్. నర్సింగ్ రావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## ఉద్యోగ విరమణ పొందిన సిటీఓ మోహన్ రాజ్ దంపతులకు ఘన సన్మానం: ఆఫీస్ స్టాఫ్



గద్వాల ప్రతినిధి, జనవరి 31(విజన్ ఆంధ్ర) గద్వాల జిల్లా కేంద్రంలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలోని సిటివో విధులు నిర్వర్తిస్తున్న మోహన్ రాజ్, పద్మలీల దంపతులను శుక్రవారం ఉద్యోగ విరమణ సన్మానం మహోత్సవం సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, ఆఫీస్ స్టాఫ్ శాలువాలు కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ

మోహన్ రాజ్ దంపతుల శేష జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అనునిత్యం ఆనందమయంగా సాగాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటూ, వారికీ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపాలిటీల మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్..ఎమ్మెల్యే విజేయుడు

అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అల్లంపూర్ నియోజకవర్గం చెందిన వివిధ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించారు.

హైదరాబాద్ లో తెలంగాణ భవన్ నందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వివిధ మున్సిపాలిటీ చైర్మన్ లకు, వైస్ చైర్మన్ లకు ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి వర్యులు బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది,అనంతరం తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అయిజ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు, వడ్డేపల్లి



మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కర్ల సూరి, అలంపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మనోరమ, వైస్ చైర్మన్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బి అర్ యస్.పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బిసిల హక్కుల కోసమే యుద్ధభేరి

### -బిసి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి, జనవరి 31(విజన్ ఆంధ్ర): బిసిల హక్కుల కోసమే యుద్ధభేరీ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ బిసి గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. ఫిబ్రవరి 2న హనుమకొండ లోని ఆర్ట్స్, సైన్స్ కళాశాల మైదానంలో జరుగే బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ విజయవంతం చేయాలని డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా, బిసిల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు, బీసీ కులాల రక్షణ, బీసీ హక్కుల సాధన కోసం బిసిలంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘ పట్టణ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం

### క్యాలండర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు

### ఈ సంఘం తెలుగు రాష్ట్రాల్లో నూతన వరవడి సృష్టించబోతుంది

### మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్

నేలకొండపల్లి జనవరి 31(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం విద్యార్థి లోకానికి శుభ సూచకం అని దిగంబర్ కాంబ్లీ.

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనమండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు గండమల్ల చెన్నయ్య, సమతా సైనిక్ దళ్ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లీ ముఖ్యులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో, గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడేలా కృషి చేయాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు . సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది . అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను





అనుకున్న మైలురాళ్లు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లీ మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో ఫొత్త పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని, 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ద్వాజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని ముసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా బి ఆర్ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య .ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్. పిట్టల భాగ్యమ్మ. సల్లూరి దేవ సహాయం. బట్ట పోతుల ప్రకాశం. పిల్లి కొండల్. రాణి. తదితరులు పాల్గొన్నారు.